క్లుప్తంగా

పచ్చని ప్రకృతి ఏర్పాటుకు ఎన్టీపీసీ పెద్దపీట


మొక్కలు నాటే కార్యక్రమంలో ఈడీ

జ్యోతినగర్: ఎన్టీపీసీ సంస్థ విద్యుత్ ఉత్పత్తితో పాటు పచ్చని ప్రకృతి ఏర్పాటుకు పెద్దపీట వేస్తుందని ఎన్టీపీసీ రామగుండం–తెలంగాణ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సామంత అన్నారు. ప్రపంచ ఓజోన్‌డే సందర్భంగా మంగళవారం ఎన్టీపీసీ రామగుండం పీటీఎస్‌లో జరిగిన కార్యక్రమంలో మొక్కలు నాటారు. ఉన్నతాధికారులు, అధికారులు, వివిధ యూనియన్ల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించండి

రామగుండం: గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలనతో క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న ఆరోపించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేకాధికారుల పాలనపై నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ దృష్టిసారించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రజాపంథా ప్రతినిధులు ఆడెపు శంకర్, కోడిపుంజుల లక్ష్మి, బుదారపు దేవయ్య, రామయ్య, మార్త రాధక్క, స్వరూప, రాజమ్మ, పద్మ, సుమలత, నిర్మల, సరిత, మమత పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లు

సుల్తానాబాద్: బతుకమ్మ ఆడడానికి పట్టణంలోని పలు కాలనీలను మంగళవారం కార్మికులతో శుభ్రం చేయించినట్లు మున్సిపల్ కమిషనర్ రమేశ్ తెలిపారు. 15 వార్డుల్లో పలు ప్రాంతాల్లోని బతుకమ్మ ఆడే ప్రాంతాలను గుర్తించి శుభ్రం చేయించారు. బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో అసౌకర్యాలు కలగకుండా విద్యుత్ సౌకర్యం, మౌలిక వసతులను కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

కమాన్‌పూర్: ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు పీఆర్సీని ప్రభుత్వం వెంటనే అమలు చేసి పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మలక రాంకిషన్‌రావు డిమాండ్ చేశారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే 2023 జూలై నుంచి కొత్త పీఆర్సీని అమలు చేయాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు శంశోద్దీన్, మల్లేశ్వరరావు, డీటీఎఫ్ మండల అధ్యక్షులు సదయ్య, రాజు, రమేశ్ పాల్గొన్నారు.

జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి



నిరసనలో జర్నలిస్టులు

పెద్దపల్లిరూరల్: జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించడాన్ని నిరసిస్తూ మంగళవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఖమ్మంలో టీవీ ఛానల్ విలేకరిపై పోలీసులు నమోదు చేసిన తప్పుడు కేసును వెంటనే ఎత్తేయాలని అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోపి డిమాండ్ చేశారు. అమరవీరుల స్థూపం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. జర్నలిస్టుల నిరసనకు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, సీపీఐ జిల్లా అధ్యక్షుడు తాండ్ర సదానందం మద్దతు ప్రకటించారు. జర్నలిస్టు సంఘం నాయకులు ప్రకాశ్, రమేశ్, నరేశ్, తిరుపతి, శంకర్, మల్లేశ్, సతీశ్‌రెడ్డి, సమ్మయ్య, వేణుగోపాల్, సాబీర్‌పాషా, వంశీ, వెంకటేశ్, చందర్, సంతోష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల గ్రామీణస్థాయి క్రికెట్ టోర్నీ

ఎలిగేడు: ఎలిగేడు మండలంలోని ధూళికట్టలో ఈనెల 20న పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల గ్రామీణ స్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్స్ రంగు శ్యాంగౌడ్, విష్ణు, మనోజ్ తెలిపారు. పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లోని గ్రామీణ క్రీడాకారులు 19లోపు ఎంట్రీ ఫీజు రూ.1000 చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలని కోరారు. టోర్నీలో పాల్గొనేవారు తప్పనిసరిగా ఆధార్‌కార్డు వెంట తెచ్చుకోవాలని సూచించారు. విన్నర్ జట్టుకు రూ.20వేలు, రన్నర్ జట్టుకు రూ.10వేలు ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 78936 31921, 97040 34846, 88976 66069 నంబర్లను సంప్రదించాలని ఆర్గనైజర్లు పేర్కొన్నారు.

ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

• ఎమ్మెల్యే విజయరమణారావు


ఉత్తమ ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే విజయరమణారావు

కాల్వశ్రీరాంపూర్: నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులేనని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. ఎంఈవో మహేశ్ కుమార్ నేతృత్వంలో మండల కేంద్రంలో మంగళవారం 18 మంది ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి మాట్లాడారు. నియోజకవర్గంలో పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం రూ.10 కోట్లు కేటాయించిందన్నారు. తహసీల్దార్ జగదీశ్వర్‌రావు మాట్లాడారు. ఎంఈవోతోపాటు ఉత్తమ ఉపాధ్యాయులు, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సదయ్య, పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోచయ్య, మండల అధ్యక్షుడు హరికృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ శ్రేణులు సమాజసేవలో పాల్గొనాలి


మాట్లాడుతున్న సంధ్యారాణి

జ్యోతినగర్: ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ శ్రేణులు 15రోజుల పాటు సమాజ సేవలో పాల్గొనాలని పార్టీ రామగుండం నియోజవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి పిలుపునిచ్చారు. ఎన్టీపీసీ రామగుండంలో మంగళవారం బీజేపీ మండల అధ్యక్షుల సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హన్మంతుగౌడ్, సేవాపక్వాడ్ నియోజక వర్గ కన్వీనర్ కొండపర్తి సంజీవ్‌తో కలిసి ఆమె మాట్లాడారు. 15రోజుల పాటు అన్ని మండల కేంద్రాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రక్తదాన శిబిరాలు, ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ అంశాలపై చిత్రలేఖనం, స్వచ్ఛభారత్, నమో మారథాన్, మొక్కలు నాటడం, దీన్‌దయాళ్‌కు నివాళి అర్పించడం, మేధావులతో సమావేశం, డాక్యుమెంటరీ ప్రదర్శన, ఖాదీ స్టాల్స్ ఏర్పాటు, దివ్యాంగులకు సన్మానం, ఉపకరణాలు పంపిణీ, విశిష్ట (పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మ విభూషణ్, అర్జున అవార్డు పొందిన) వ్యక్తులకు సన్మానం, మహాత్మాగాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు పుష్పాంజలి, ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు కార్యక్రమాలు చేపట్టాలని వివరించారు. కార్యక్రమంలో బోడకుంటి సుభాశ్, మేర్గు నరేశ్, ఊరగొండ అపర్ణ, కోడూరి రమేశ్, పవన్ సాయి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఉపాధిహామీ జాబ్‌కార్డులివ్వాలి


కాల్వశ్రీరాంపూర్‌లో ఈజీఎస్ ప్రజావేదిక

కాల్వశ్రీరాంపూర్: ఉపాధిహామీ పథకంలో అర్హులైన వారందరికీ జాబ్ కార్డులందించి కూలీల సంఖ్య పెంచాలని ఈజీఎస్ ఏపీడీ సత్యనారాయణ ఆదేశించారు. మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఈజీఎస్ 15వ విడత ప్రజావేదిక ఎంపీడీవో పూర్ణచందర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. 2024–25లో ఇప్పటి వరకు మండలంలోని 24పంచాయతీల్లో రూ.నాలుగున్నర కోట్లు ఖర్చు చేయగా, పంచాయతీరాజ్ పనుల్లో రూ.కోటిన్నర ఖర్చు చేశారని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో చేపట్టిన పనులపై సోషల్ ఆడిటర్లు సర్వే చేసి సేకరించిన నివేదికపై ప్రజావేదికలో చర్చించారు. పొరపాట్లను సరిదిద్దుకోవాలని, అవకతవకలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి రికవరీ చేయాలన్నారు. ప్రతీ పనిని ఎంబీ రికార్డు చేయాలని సూచించారు. విజిలెన్స్ ఆఫీసర్ పంజాల కొమురయ్య, జిల్లా అంబుడ్స్‌మెన్ శరత్‌చందర్‌రావు, క్వాలిటీ కంట్రోలర్ ఆఫీసర్ మల్లికార్జున్, ఏపీవో మంజుల, హరికృష్ణ, శరత్, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సోషల్ ఆడిటర్లు పాల్గొన్నారు.

నైపుణ్యాలు పెంపొందించుకుంటేనే భవిష్యత్

పెద్దపల్లిరూరల్: ఉన్నత విద్య చదివే విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ప్రతిభా నైపుణ్యాలు పెంపొందించుకోవాలని వీహబ్ కోఆర్డినేటర్ మారుతి సూచించారు. పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులకు వీహబ్ ప్రతినిధులు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మహిళా సాధికారిత సాధించడమే వీహబ్ లక్ష్యమని కోఆర్డినేటర్ మారుతి పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సయ్య, సతీశ్‌కుమార్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

ధర్మారం: ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి లక్ష్మణ్‌కుమార్ నిధులు మంజూరీ చేయించారని ధర్మారం మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లా నాయక్ తెలిపారు. మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైస్ చైర్మన్ అరిగె లింగయ్య, పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సోగాల తిరుపతితో కలిసి ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా లక్ష్మణ్‌కుమార్ సీఎం రేవంత్‌రెడ్డి, ఆర్థికశాఖ మంత్రి బట్టి విక్రమార్కను కలిసి రూ.5.20కోట్ల నిధులు మంజూరీ చేయించారన్నారు. ధర్మారం మండల కేంద్రంలో గ్రామ శివారులోని కొత్తపల్లి ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి ఎండపల్లి బీటీ రోడ్డు వరకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ.3కోట్ల 20 లక్షలు, మద్దులపల్లి నుంచి పెగడపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి రూ.2కోట్ల నిధులు మంజూరీ చేయించారన్నారు. నాయకులు చిరంజీవి, ఎల్లయ్య, అప్పు ఉన్నారు.

• సింగరేణి కార్మికుని ఇంట్లో చోరీ

గోదావరిఖని: స్థానిక చంద్రబాబునాయుడు కాలనీలో నివాసముంటున్న సింగరేణి ఉద్యోగి గడ్డం కృష్ణ ఇంట్లో సోమవారం రాత్రి చోరీ జరిగింది. తన బాబు ఆరోగ్యం బాగోలేకపోవడంతో తాళం వేసి ఊరికి వెళ్లి 15నాడు రాత్రి తిరిగివచ్చే సరికి దొంగలు పడ్డారు. ఇంటి తాళం పగులగొట్టి బీరువా, కప్‌బోర్డులో ఉన్న వెండి, బంగారు వస్తువులు ఎత్తుకెళ్లినట్లు గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 12తులాల బంగారం, 6తులాల వెండి దొంగలు ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ రెండో సీఐ రవీందర్ పేర్కొన్నారు.

• దేశ భవిష్యత్తును రూపుదిద్దేది టీచర్లే

ధర్మారం: తరగతి గదిలో దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులకే ఉంటుందని తహసీల్దార్ ఉదయ్‌కుమార్ అన్నారు. మండలంలోని సంస్కృతి బాంకెట్ హాల్‌లో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎంపికైన 20మంది ఉత్తమ ఉపాధ్యాయులను తహసీల్దార్ ఉదయ్‌కుమార, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మండల విద్యాధికారి ప్రభాకర్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

• ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

మంథని: ముత్తారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న 12 మంది ఉత్తమ ఉపాధ్యాయులను మంగళవారం ధర్మపూర్ మోడల్ స్కూల్‌లో ఎంఈవో ఎన్.హరిప్రసాద్, ఎంపీడీవో సురేశ్ సన్మానించి, జ్ఞాపికలు బహూకరించారు.

• ట్రస్మా జిల్లా అధ్యక్షుడికి సన్మానం

కమాన్‌పూర్: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైన ప్రగతి విద్యాసంస్థల అధినేత, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు అబ్బు కేశవరెడ్డిని మండల కేంద్రంలో మంగళవారం ప్రయివేటు పాఠశాలల ఆధ్వర్యంలో సన్మానించారు. కంఫర్ట్ గ్రామర్, ఆపిల్ కిడ్స్ పాఠశాల యాజమాన్యం అర్నకొండ వినయ్, చదువు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

• నిద్రలోనే యువతి మృతి

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని డిటైపు క్వార్టర్‌లో యువతి నిద్రలోనే మృతి చెందింది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టులో ఉద్యోగం చేస్తున్న పాగిడి జయరాజు కుమార్తె అనూష(29) కొద్ది నెలలుగా మానసికంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. మంగళవారం ఉదయం ఆమె నిద్ర లేవకపోవడంతో పాటు ఎలాంటి కదలికలు లేకపోవడంతో ఎన్టీపీసీ పీటీఎస్‌లోని ధన్వంతరి ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి తండ్రి జయరాజు ఎన్టీపీసీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎన్టీపీసీ ఎస్సై టి.ఉదయ్‌కిరణ్ కేసు నమోదు చేసుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమె నేత్రాలను నేత్రదానం చేశారు.

• ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మొట్లపల్లిలో మానేరు నది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని, దీంతో రోడ్లు ధ్వంసం అవుతున్నాయని స్థానిక రైతులు తహసీల్దార్ పుల్లూరి జగదీశ్వర్‌రావుకు మంగళవారం ఫిర్యాదు చేశారు.

• అనుచిత వ్యాఖ్యలు సరికాదు

కమాన్‌పూర్: దుద్దిళ్ల కుటుంబంపై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండలంలోని పేంచికల్‌పేటలో గల అంబేడ్కర్ విగ్రహానికి మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నాయకులు, దళిత నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఇకనైనా విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. ఇరుగురాల శేఖర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అన్వర్, ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు పాల్గొన్నారు.

• ప్రభుత్వ భూమి కబ్జా.. ప్రహరీ కూల్చివేత

రామగిరి(ముత్తారం): ముత్తారం మండలం సీతంపేటలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్రహరీ నిర్మించిన ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన అన్నం రాజమల్లు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్రహరీ నిర్మాణానికి ప్రయత్నించడంతో అధికారులు పలుమార్లు నోటీసులు జారీ చేశారు. నోటీసులు ఇచ్చినా మంగళవారం ప్రహరీ నిర్మాణం చేపట్టడంతో గ్రామస్తులు ఎంపీడీవో సురేశ్‌కు ఫిర్యాదు చేశారు. నిర్మిస్తున్న ప్రహరీని రామగిరి ఎస్సై శ్రీనివాస్, ముత్తారం ఎంపీడీవో సురేశ్ ఆధ్వర్యంలో కూల్చివేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

• మహిళల భద్రతపై అవగాహన

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి పట్టణంలోని ఇండియన్ మిషన్ హైస్కూల్‌లో మంగళవారం షీటీం బృందం సభ్యులు ఆన్‌లైన్ మోసాలు, మహిళ భద్రత పలు అంశాలపై అవగాహన కల్పించారు. వేధింపులకు గురయ్యే మహిళలు, విద్యార్థులు 63039 23700 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. సభ్యులు మౌనిక, సురేశ్, కరస్పాండెంట్ ధనుంజయరెడ్డి, హెచ్ఎం జయరాజ్ పాల్గొన్నారు.

‘సమస్యల పరిష్కారంలో యాజమాన్యం విఫలం’

గోదావరిఖని: సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముస్కె సమ్మయ్య ఆరోపించారు. ఆర్జీ–2 ఏరియా ఓసీపీ–3 కృషిభవన్, బేస్‌వర్క్‌షాప్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. డిస్మిస్ కార్మికులకు ఉద్యోగాలివ్వడం, పెండింగ్ సమస్యలు పరిష్కరించడం తదితర డిమాండ్లపై యాజమాన్యం అంగీకరించి పరిష్కరించలేదన్నారు. 19న అన్ని జీఎం కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నాయకులు ఎల్.ప్రకాశ్, కె.రాజరత్నం, జీగురు రవీందర్, సాంబశివరావు, అన్నారావు పాల్గొన్నారు.

కొత్త బొగ్గు బ్లాకులపై ప్రభుత్వం దృష్టి

గోదావరిఖని: కొత్తబ్లాకుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఐఎన్‌టీయూసీ రామగుండం రీజియన్ ఉపాధ్యక్షుడు కె.సదానందం, శంకర్ నాయక్, రవీందర్‌రెడ్డి అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికులకు లాభాల వాటాపై గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తోందన్నారు. స్ట్రక్చర్ మీటింగ్‌లో కార్మికుల సమస్యలపై చర్చించాల్సి ఉండగా బాధ్యత లేకుండా సమావేశాన్ని బహిష్కరించడం ఏంటని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు మండ రమేశ్‌గౌడ్, ఎస్.మల్లేశ్, తాటి రాజయ్య, వెంకటేశ్వర్లు, గుండేటి శ్రీనివాస్, తాటికొండ అంజయ్య, రాజిరెడ్డి పాల్గొన్నారు.

35శాతం లాభాల వాటా చెల్లించాలి

రామగిరి: సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరం సాధించిన లాభాల్లో నుంచి కార్మికులకు 35శాతం చెల్లించాలని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావు డిమాండ్ చేశారు. అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు గనిలో మంగళవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. నూతన గనులు ఏర్పాటు చేయాలని, ఏపీఏలోని జనరల్ అసిస్టెంట్లను, ఆర్జీ–3 ఏరియాలో ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. పిట్ సెక్రటరీ గంగాధర్ అధ్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆర్జీ–3 బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్రారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బి.క్రాంతి, నాయకులు రమేశ్, సంతోష్, రంజిత్, రాజేశ్ పాల్గొన్నారు.

మెగా హెల్త్‌క్యాంపు వినియోగించుకోవాలి

పాలకుర్తి: మండల ప్రజల సౌకర్యార్థం మక్కాన్‌సింగ్ సేవాసమితి ఆధ్వర్యంలో 18న బసంత్‌నగర్‌లో నిర్వహించే మెగా హెల్త్ క్యాంపును మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కన్నాల సింగిల్‌విండో చైర్మన్, అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ యూనియన్ అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి కోరారు. బసంత్‌నగర్‌లోని వర్కర్స్‌క్లబ్ ఆవరణలో మంగళవారం యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్శవేని శ్రీనివాస్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ సహకారంతో నిర్వహించే ఈ వైద్యశిబిరంలో హైదరాబాద్‌కు చెందిన వైద్య నిపుణులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. అన్నిరకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి, మందులు పంపిణీ చేస్తారన్నారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 వరకు బసంత్‌నగర్‌లోని వర్కర్స్‌క్లబ్ ఆవరణలో శిబిరం జరుగుతుందని తెలిపారు.

మదర్ థెరిసా అవార్డుకు నారగోని సతీశ్ ఎంపిక



కమాన్‌పూర్: మండల కేంద్రానికి చెందిన నారగోని సతీశ్‌గౌడ్ మదర్ థెరిసా అవార్డుకు ఎంపికైనట్లు గ్లోబల్ ఫౌండేషన్ వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు చదువు వెంకట్‌రెడ్డి తెలిపారు. సతీశ్ హెల్పింగ్ హ్యాండ్స్ పేరుతో ఆపదలో ఉన్న ఎంతో మందికి చేస్తున్న ఆర్థిక సహాయాలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. 22న హైదరాబాద్ రవీంద్రభారతీలో జరిగే కార్యక్రమంలో అవార్డును ప్రముఖుల చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందన్నారు.

రీజినల్ స్థాయి పోటీలు ప్రారంభం


పోటీలు ప్రారంభిస్తున్న ఏరియా ఇంజినీర్

రామగిరి: మండలంలోని సెంటినరికాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సీఈఆర్ క్లబ్‌లో ఆర్జీ–3, ఏపీఏ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రీజినల్ స్థాయి షటిల్, టేబుల్ టెన్నిస్ పోటీలను ఆర్జీ–3 ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర్ బాబు ప్రారంభించారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, బెల్లం శ్రీనివాస్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డీవైపీఎం వి.సునీల్‌ప్రసాద్, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ అంజయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.



కమాన్‌పూర్: మండలంలోని పేంచికల్‌పేటలో గల అంబేడ్కర్ చౌరస్తా నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లే దారిపై గుంతలు ఏర్పడ్డాయి. దీంతో దారిపై వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వాహనాలు అదుపుతప్పుతున్నాయని, పైపులైన్ ఏర్పాటు కోసం రహదారిని తవ్వించడంతోనే దారిపై గుంతలు పడినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి గుంతలు పూడ్చాలని వారు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

ఆస్తుల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న జీఎంలు

గోదావరిఖని: సింగరేణి ఆస్తుల పరిరక్షణలో సెక్యూరిటీ సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కార్పొరేట్ సెక్యూరిటీ జీఎం లక్ష్మీనారాయణ ఆదేశించారు. ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్‌తో కలిసి మంగళవారం ఏరియా కాన్ఫరెన్స్ హాలులో రామగుండం, బెల్లంపల్లి రీజియన్ సెక్యూరిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సెక్యూరిటీ విధులు నిర్వహించే సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం తగ్గించాలన్నారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ దొంగతనాలు జరగకుండా క్రమశిక్షణతో విధులు నిర్వహించాలన్నారు. స్టోర్స్ ప్రధాన గేట్లు పటిష్టంగా ఉండాలని, స్టోర్ చుట్టూ లైటింగ్ ఉండేలా చూడాలన్నారు. ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. దొంగతనాల నివారణకు పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. సమావేశంలో ఆర్జీ–1, 2, 3, శ్రీరాంపూర్, బెల్లంపల్లి, మందమర్రి ఏరియాలకు చెందిన సెక్యూరిటీ అధికారులు వీరారెడ్డి, షరీఫ్, షబీరుద్దీన్, జక్కారెడ్డి, రవి, శ్రీధర్ పాల్గొన్నారు.

లాభాల వాటా ప్రకటనలో సింగరేణి జాప్యం


మాట్లాడుతున్న సీతారామయ్య

గోదావరిఖని: లాభాలవాటా ప్రకటనలో సింగరేణి యాజమాన్యం జాప్యం చేస్తోందని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. జీడీకే–11వ గనిపై మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుట్రపూరితంగానే యాజమాన్యం ఈవిధంగా చేస్తోందని ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం ఆగస్టు 24న బోర్డు సమావేశం నిర్వహించిందని, అందులో జరిగిన విషయాన్ని సెప్టెంబర్ 12న హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో కంపెనీకి వచ్చిన లాభాలను ప్రకటించాలని, 35శాతం వాటా త్వరగా చెల్లించాలని కోరామన్నారు. సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 19న సింగరేణివ్యాప్తంగా అన్ని జీఎం ఆఫీసుల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, ఆరెల్లి పోషం, రంగు శ్రీను, ఎస్.వెంకటరెడ్డి, సయ్యద్ సోహెల్, గండి ప్రసాద్, ఎం.చక్రపాణి, చెప్యాల భాస్కర్, గోసిక మోహన్, కె.కనకరాజ్, గౌస్, శంకర్ పాల్గొన్నారు.

పరిహారం చెక్కు అందజేత


చెక్కు అందిస్తున్న కాంట్రాక్టర్ రాజ్‌కుమార్, కాంట్రాక్టర్లు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తూ కాంట్రాక్టు కార్మికుడు శ్రీకాంత్ ఇటీవల మృతి చెందాడు. కాగా అతడి కుటుంబానికి కాంట్రాక్టర్ రాజ్‌కుమార్, కాంట్రాక్టర్లు పరిహారం చెక్కు అందించారు. ఎన్టీపీసీ రామగుండం డీఎం ప్లాంటులో విధులు నిర్వహించిన శ్రీకాంత్ గుండెపోటుతో మృతి చెందాడు. అతడి కుటుంబానికి సంబంధిత కాంట్రాక్టర్ రాజ్‌కుమార్ రూ.7.50లక్షల పరిహారం అందించేందుకు కాంట్రాక్టర్లు, యునైటెడ్ ఫోరం నాయకులు మధ్య ఒప్పందం కుదిరింది. ఒప్పందం ప్రకారం రూ.3.20లక్షల విలువ గల చెక్కును అందించారు. మిగతా పరిహారం త్వరలో అందించేందుకు కాంట్రాక్టర్లు హామీ ఇచ్చారు. కాంట్రాక్టర్లు ఏలిని నారాయణ, పేరం రమేశ్, మేకల మల్లేశ్, రాజాకిషన్‌రావు, జేఏసీ నాయకులు ఇజ్జగిరి భూమయ్య, చిలుక శంకర్, నాంసాని శంకర్ పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహస్వామి ఆలయ హుండీ లెక్కింపు

ధర్మారం: మండలంలోని ఖిలావనపర్తి శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం హుండీ మంగళవారం లెక్కించారు. ఆలయ ఈవో కోస్నా కాంతరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పోలుదాసరి సంతోష్ ఆధ్వర్యంలో లెక్కింపు నిర్వహించారు. రూ.37,645 ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. కేవలం 4నెలల వ్యవధిలోనే లెక్కించడపు చేయటంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

ఆకస్మిక తనిఖీ


తనిఖీ చేస్తున్న సెక్యూరిటీ జీఎం లక్ష్మీనారాయణ

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–2 పరిధిలోని ఓసీపీ–3 స్టోర్స్‌లో మంగళవారం రాత్రి సెక్యూరిటీ జీఎం లక్ష్మీనారాయణ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్టోర్స్ డీజీఎం విజయ్‌కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్‌మహ్మద్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ రాజయ్య ఉన్నారు.

కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి


మాట్లాడుతున్న కోట రవీందర్‌రెడ్డి

రామగిరి: సింగరేణి కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సంస్థ సంరక్షణ కోసం ఐఎన్‌టీయూసీ నిరంతరం కృషి చేస్తుందని ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సెంటినరికాలనీలో నిర్వహించిన ఐఎన్‌టీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యలు, ఇతర అంశాలపై పిట్ సెక్రటరీలతో చర్చించారు. కేంద్ర కార్యదర్శులు గడ్డం తిరుపతియాదవ్, ఎల్లంకి రామారావు, రాజకుమార్, బిక్ష నాయక్, బ్రాంచ్ కార్యదర్శులు నరెడ్ల శ్రీనివాస్‌రావు, సత్రం సమ్మయ్య, పిట్ సెక్రటరీలు రామిడ్ల మనోహర్, చారి, వెంకటస్వామి, సర్వన్ తేజవత్ పాల్గొన్నారు.